గిరిజన మండలాల్లో వేరుశెనగ సాగు విస్తరణ

- చింతపల్లి ఆర్‌ఏ ఆర్‌ఎస్ శాస్త్రవేత్తలు ప్రణాళిక
- ఖరీఫ్‌లో 'కే-7 బోల్డ్' రకం విత్తనం రైతులకు పంపిణీ
- ఎకరాకు 16-18 క్వింటాళ్లు... - ప్రయోగాత్మకంగా 'కదిరి లేపాక్షి' రకం సాగు
- ఎకరాకు 18-20 క్వింటాళ్ల దిగుబడి
- వచ్చే ఏడాది రైతులకు అందుబాటులో విత్తనాలు

విశాలాంధ్ర-చింతపల్లి : ఉన్నత పర్వతశ్రేణి గిరిజన మండలాల్లో వేరుశనగ సాగు విస్తరణకు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. మార్కెట్లో అధిక గిరాకీ వున్న కే-7 బోల్డ్ (కదిరి) విత్తనాలను రైతులకు మినీ కిట్స్ రూపంలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే మరింత దిగుబడినిచ్చే నూతన వంగడం కదిరి లేపాక్షి రకాన్ని ఇక్కడ ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్నారు. అల్లూరి జిల్లా, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని గిరిజన మండలాల్లో గిరిజన రైతులు ఖరీఫ్, రబీ సీజన్లలో సంప్రదాయ వేరుశనగ రకాలను సాగుచేస్తున్నారు. ఎకరాకు ఐదారు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తున్నది. దీంతో వేరుశనగ సాగును విస్తరించేందుకు, వాణిజ్య సరళిలో సాగు చేసేందుకు రైతులు ఆసక్తిచూపడం లేదు. మరోవైపు గిరిజన ప్రాంతంలో వాతావరణం, నేలలు, వేరుశనగ సాగుకు అత్యంత అనుకూలమని పరిశోధనల ద్వారా శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో గిరిజన రైతులతో వాణిజ్య సరళిలో వేరుశనగ సాగును ప్రోత్సహించాలని భావించిన శాస్త్రవేత్తలు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను రైతులకు అందజేయాలని నిర్ణయించారు. గత ఏడాది చింతపల్లిలో జరిగిన జోనలాయి పరిశోధన, విస్తరణ సలహామండలి (ఆర్ఆర్ఆఏసీ) సమావేశాల్లో అధిక దిగుబడి, గింజ పెద్ద పరిమాణంలో వుండే కే-7 బోల్డ్ రకం విత్తనాన్ని రైతులకు అందజేయడంతోపాటు సాగు విస్తీర్ణం పెంపొందించాలని తీర్మానం చేశారు. తరువాత పరిశోధన స్థానంలో కే-7 బోల్డ్ రకం వంగడాలను ప్రయోగాత్మకంగా సాగుచేసి ఉత్తమ ఫలితాలు సాధించారు. దీంతో ఈ ఏడాది ఖరీఫ్లో కే-7 బోల్డ్ రకం విత్తనాలను మినీ కిట్స్ రూపంలో పంపిణీ చేసి, రైతులతో సాగు చేయించాలని శాస్త్రవేత్తలు ప్రణాళికను సిద్ధం చేశారు. కే-7 బోల్ వేరుశనగ గింజ పరిమాణం సంప్రదాయ రకాలతో పోలిస్తే రెట్టింపు వుంటుంది. గింజల్లో నూనె 75 శాతానికిపైగా వుంటుంది. చీడపీడల బెడద చాలా తక్కువ. ఒక మొక్క నుంచి కనీసం అర కిలో దిగుబడి వస్తుంది. దీంతో మార్కెట్లో ఈ రకం వేరుశనగ కాయలు/గింజలకు గిరాకీ అధికంగా వుంది.

ఎకరాకు 16-18 క్వింటాళ్ల దిగుబడి : నూతన వేరుశనగ రకం కే-7 బోల్ ఎక రాకు 16-18 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రస్తుతం రైతులు సాగుచేస్తున్న సంప్రదాయ రకాలు ఎకరాకు ఐదారు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తున్నది. కే-7 బోల్డ్ రకం సాగు చేసినట్టయితే మూడు రెట్లు అధిక దిగుబడి పొందవచ్చునని శాస్త్రవేత్తలు అంటున్నారు.

ప్రయోగాత్మకంగా 'కదిరి లేపాక్షి' సాగు : చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో 'కదిరి లేపాక్షి' అనే వేరుశనగ రకాన్ని ప్రయోగాత్మకంగా సాగు చేశారు. ఎకరాకు 18-20 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నట్టు గుర్తించారు. ఇది తెగుళ్లు, చీడపీడలను తట్టుకుంటుంది. గింజల్లో 51 శాతం నూనె ఉంటుంది. ప్రయోగాత్మక సాగులో ఉత్తమ ఫలితాలు రావడంతో ఈ రకాన్ని కూడా గిరిజన రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు.

వేరశనగ సాగు విస్తరణకు చర్యలు : గిరిజన రైతులకు నాణ్యమైన విత్తనం అందించి వేరుశనగ సాగును విస్తరించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించామనీ, ఈ ఏడాది ఖరీఫ్లో కే-7 బోల్డ్ రకం విత్తనాన్ని మినీకిట్స్ రూపంలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామనీ, అలాగే ప్రయోగాత్మకంగా సాగు చేపట్టిన 'కదిరి లేపాక్షి' రకంలో ఉత్తమ ఫలితాలు వచ్చాయనీ, వచ్చే ఏడాది ఈ రకం విత్తనాలను రైతులకు అందజేస్తామనీ, సాగు విధానం, నూతన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ ఇస్తున్నామని స్థానిక ఏడిఆర్ డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు.

ప్రశాంత ఎన్నికలే ధ్యేయం : ఆర్డీఓ హేమలత

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : ప్రశాంత ఎన్నికల నిర్వహణే తమ ధ్యేయమని ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పార్వతీపురం ఆర్డీఓ కె.హేమలత తెలిపారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ ఫ్లెక్సీల ఏర్పాటు ర్యాలీలు, సభలు, సమావేశాలకు అభ్యర్థులు సువిధ యాప్ ద్వారా ఆన్లైన్లో గాని, నేరుగా గాని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఓలు, ఎన్నికల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని, ఎన్నికలకు సంబంధించి పార్వతీపురం కార్యాలయంలో సమాచార కేంద్రం శ్రీనివాసరావు, (సెల్ 7989099866) ఏర్పాటు చేశామని, పోలీస్, ఆర్&బీ, ఎలక్ట్రికల్, అగ్నిమాపక విభాగాలకు చెందిన అధికారులు మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ సెల్ విభాగంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రచారానికి 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 18న ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తుందని, అప్పటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, అభ్యర్థుల ప్రచార ఖర్చులు 18 ముందు అయితే ఆయా పార్టీల ఖాతాల్లోను, 18 తర్వాత అయితే అభ్యర్థుల ఖాతాల్లో ఎన్నికల ఖర్చుగా నమోదు చేస్తామని తెలిపారు. నియోజక వర్గంలో మూడు మండలాలు, ఒక మున్సిపాలిటీ లో 23 సమస్యాత్మక ప్రాంతాలను పోలీస్ ఉన్నతాధికారులు గుర్తించా రని, ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్లను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామని వాటినే ఈవిఎంల స్ట్రాంగ్ రూంగా ఉపయోగిస్తా మని నియోజక వర్గంలో మొత్తం 37 రూట్ అధికారులను నియమించామని తెలిపారు. ఈ ఏడాది నుంచి హోం ఓటింగ్ విధానం అమల్లోకి వచ్చిందని, 85ఏళ్లు దాటి మంచానికే పరిమితమైన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని, వీరు ఫారం-12ను దగ్గర్లో ఉన్న బూత్ లెవిల్ ఆఫీసర్ కు అందజేయాలని అటువంటి వారింటికి బ్యాలెట్ పత్రం, బాక్సు, పోలీసు ఎస్కార్ట్ వారి ఇంటికి పంపిస్తామని అన్నారు. నియోజకవర్గంలో రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, పార్వతీపురం మండలం అడారు, ఆర్కే బట్టివలస చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేశామని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఆంధ్రా - ఒడిశా సరిహద్దులో భద్రతను పటిష్టపరిచామని, ఒడిశా నుంచి గంజాయి, సారా, మాదకద్రవ్యాలు రాకుండా నిఘా పెట్టామని తెలిపారు. నియోజక వర్గంలో మొత్తం 233 పోలింగ్ కేంద్రాలున్నాయని, మూడు మండలాలకు ముగ్గురు ఎఆర్ఓ లను నియమించామని, 33 సెక్టార్ అధికారులు, 37 రూట్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించామని, ప్రిసైడింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బందితో సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు లెక్కించేందుకు.అవసరమైన సిబ్బందిని సిద్ధం చేశామని, ఎంసీసీ నిబంధనలు ఉల్లంఘనపై ఆర్డీఓ కార్యాలయంలో కంట్రోల్ రూం (08963-229228) ఏర్పాటు చేశామని తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి : ఎమ్మెల్యే జోగారావు విజ్ఞప్తి

విశాలాంధ్ర-సీతానగరం/పార్వతీపురం/బలిజిపేట : రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి గతఐదేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలనుచూసి వైఎస్సార్సీపీకు ఓటువేసి వైఎస్ జగన్మోహన్రెడ్డిని రెండోసారి సీఎం చేయాలని సిటింగ్ ఎమ్మెల్యే, పార్వతీపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అలజంగి జోగారావు తెలిపారు. ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నియోజక వర్గంలోని మూడు మండలాల పరిధిలో నిర్వహించారు. నియోజకవర్గంలో గతఐదేళ్లుగా యెనలేని అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. అందరికీ 24గంటలపాటు అందుబాటులో ఉండి ప్రజల కష్ట సుఖాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు రెండోసారి అవకాశాన్ని ఇవ్వాలని ఇంటింటికి వెళ్లి విజ్ఞప్తిచేస్తున్నారు. పలు గ్రామాల్లో

ఆయనవెళ్ళి అవ్వాతాతలని, అక్కా చెల్లెళ్ళను, యువతీ యువకులను, వయోజనులను, వికలాంగులని, వృద్ధులను కలిసి ఓటును వేయాలని కోరుతున్నట్లు తెలిపారు. తెల్లవారు జామునుండి రాత్రివరకు నేరుగా ఆయనే ఇంటింటికి వెళ్లి ప్రజలను, ఓటర్లను కలసి విజ్ఞప్తి చేస్తున్నారు. పలు గ్రామాల్లో జరిగిన వివాహ తదితర కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు పలువురిని పరామర్శ చేసే కార్యక్రమాల్లో కూడా పాల్గొంటున్నారు. ఇదిలాఉండగా సీతానగరం మండలంలోని వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిదులు, నాయకులు పలుగ్రామాల్లోకి వెళ్లి జోగారావుకు ఓటువేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటిసి మామిడి బాబ్జిలు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రచారం చేస్తున్నామని తెలిపారు. బలిజిపేట మండలంలోని జెడ్పీటీసీ అలజింగి రవికుమార్, ఎంపిపి ప్రతినిది జగన్మోహన్, వైస్ ఎంపిపి వెలిదిసాయి, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మురళీ కృష్ణ తదితరులు ప్రచారాన్ని నిర్వహించారు.పార్వతీపురం పట్టణంలో, గ్రామీణ ప్రాంతంలో కూడా ప్రచారాన్ని పార్టీనేతలు, ప్రజాప్రతినిదులు నిర్వహిస్తున్నారు.

400 మంది రోగులకు ప్రత్యేక వైద్య శిబిరంలో సేవలు

విశాలాంధ్ర -రంపచోడవరం... రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రీ వారి అధ్వర్యంలో రంపచోడవరం శివారు సిరిగిందల పాడులో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిభిరంలో సుమారు 400మంది రోగులు వైద్య సేవలు పొందినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిభిరంలో రామకృష్ణా మిషన్ మేనేజర్ స్వామీ రఘువీరనంద మహరాజ్, ఆఫీస్ ఇంఛార్జి స్వామీ వేదవిద్యానంధ మహారాజ్ VIHE ఇంఛార్జి స్వామీ సేవ్య నందామహారాజ్ మెడికల్ క్యాంపులో పాల్గొని మెడికల్ క్యాంపు సేవలను పరిశీలించారు. డాక్టర్ గోలి వెంకటరామారావు డా.కస్తూరి సుబ్రమణ్యం డా.శ్రీకృష్ణ పాతూరి డా.టి.వి.సుబ్బారావు, డా.దాసరి ఉమా మహేశ్ డా ఎస్.సంపత్‌కుమార్, జి.యస్. ఎల్.ఆసుపత్రికి చెందిన డాక్టర్లు పాల్గొని సుమారు వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. అవసరం అయిన వారికి 95మందికి రక్తపరీక్షలు, 13.మందికి థైరాయిడ్ పరీక్షలు 7గురికి ఇ.సి.జిలు, 15 మందికి ఎక్స్‌రేలు, 05ఫిజియథెరపీలు చేసినట్లు స్వామీజి తెలిపారు. వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించి 72 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి 24మందికి కళ్లజోళ్లు ఆరుగురిని కంటి ఆపరేషన్లు నిమిత్తం వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రికి తరలించారు. రామకృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ అన్నారు. ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్స్ ఎల్.జి.బి.భగిరథరాజు, ఉదయ్‌కిరణ్ మంగిరెడ్డి వి.వెంకట సూర్య చంద్రం వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు, రోగులకు, సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

బీసీవై పార్టీ నుంచి తాత్కాలిక మండల అధ్యక్షుల పదవులు నియామకం

విశాలాంధ్ర-అరకులోయ : బీసీవై పార్టీ ఆధ్వర్యంలో అరకు నియోజకవర్గం పరిధిలో గల వివిధ మండలాల్లో బీసీవై పార్టీ ఆదేశాలు మేరకు మండల తాత్కాలిక అధ్యక్షులుగా నియమించారు. బీసీవై పార్టీ అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దురియ సాయిబాబా ఆధ్వర్యంలో ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. అరకు నియోజక వర్గంలో నీ ముంచంగి పుట్ మండలం అధ్యక్షుడుగా కిరాసాని చంద్రుబాబు పెదబయలు మండలం అధ్యక్షుడుగా మొండిపల్లి బాలన్న,అలాగే దుంబ్రిగూడ మండలం నుంచి గుల్లేల నాగేశ్వరరావు, అనంతగిరి మండలం దురియా గణేష్‌ను పార్టీ ఆదేశాల మేరకు తాత్కాలిక మండల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని అరకు నియోజక వర్గం సమన్వయకర్త దురియ సాయిబాబా ఒక్క ప్రకటనలో పేర్కొన్నారు.

సీలేరులో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-సీలేరు : ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆదివారం సీలేరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి కె.సౌమ్య మాట్లాడుతూ క్షయవ్యాధి గుర్తింపునకు ఆరోగ్య కేంద్రంలో సాంకేతికపరమైన మిషన్ అందుబాటులో ఉందన్నారు. వ్యాధి నిర్ధారణ అనంతరం మందులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పిల్లా సాంబమూర్తి, ఆరోగ్య విస్తరణాధికారి జోజిబాబు, హెచ్ఎ సత్యనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు కెవిఎస్.కుమారి, దేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బోర్డు ఏర్పాటులో జాప్యం ఎందుకు...?

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో గల కాశీపట్నం పంచాయతీ కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ భూమి వద్ద ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డు కొద్దిరోజుల కిందట మాయమైంది ఈ మాయమైన బోర్డును మరల ఏర్పాటు చేయాలని రెవెన్యూ శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ నేటి వరకు బోర్డు ఏర్పాటు చేసే విషయంలో వెనకడుగు వేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు వాస్తవానికి గిరిజన చట్టాలు అమల్లోకి రాకపూర్వం

ఈ భూములు గిరిజనేతరుల పేర్లపై ఉండి వారు సాగు చేసేవారు అయితే గిరిజన చట్టాలు అమలులోకి వచ్చిన అనంతరం వీటిని ఇనాం భూములుగా గుర్తించి ప్రభుత్వ భూములుగా బోర్డులను ఏర్పాటు చేశారు ఈ భూములు తమవైనని పూర్వం సాగుచేసిన గిరిజనేతర వ్యక్తుల వారసులు పలుమార్లు ఉన్నతాధికారుల కు వినతులు అందించినప్పటికీ ప్రస్తుత గిరిజన చట్టాల రీత్యా వీటిని ప్రభుత్వ భూములుగానే గుర్తించడం జరుగుతుందని తెలిపి గతంలో బోర్డులను ఏర్పాటు చేశారు ఈ బోర్డులు ఎప్పటికప్పుడు మాయం అవుతూనే ఉన్నాయి ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ శాఖ అధికారులు వీటిని ఏర్పాటు చేయించిన గుర్తు తెలియని వ్యక్తులు తొలగిస్తూ వస్తున్నారు. తాజాగా వారం రోజుల కిందట మరోసారి ఈ బోర్డు మాయమైంది అయితే దీనిపై అనాధికారిక లావాదేవీలు చేసేందుకే ఈ విధంగా బోర్డులను కొందరు మాయం చేస్తున్నారని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి బోర్డు తొలగించి జిరాయితి పేరిట నమ్మబలికి అనధికారికంగా లావాదేవీలు చేపట్టేందుకు ఎప్పటికప్పుడు బోర్డులను మాయం చేస్తున్నట్లు స్థానికంగా బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి మరో మారు ఇటువంటి సంఘటన ఉత్పన్నం కాకముందే ఓటు ఏర్పాటు చేయడంతో పాటు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు అదేవిధంగా బోర్డు మాటిమాటికి తొలగిస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం నాయకులు సింగులు నాగులు తదితరులు డిమాండ్ చేస్తున్నారు

పెదభోగిలి, బక్కుపేట గ్రామాల్లో టీడీపి ప్రచార కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతానగరం : టీడీపి అదినేత చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు, టీడీపి అభ్యర్థి విజయ్ చంద్రను ఎమ్మెల్యే చేసేందుకు అంతా కలిసికట్టుగా ఉండి, కష్టపడి పనిచేయాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు.మండలంలోని పెద భోగీలి, బక్కుపేట గ్రామాల్లో విజయ్ చంద్ర సూచనలు మేరకు బాబు భవిషత్ గ్యారంటీ, టీడీపి సిక్స్ కార్యక్రమాల గూర్చి వివరించారు.ఎన్నికలు జరిగే వరకు అంతా కష్టపడి పనిచేయాలని కోరారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పెంట సత్యం నాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, సాలహరి, దామినేని భానుప్రసాద్, రెడ్డి సింహాచలంనాయుడు, తెంటు వెంకట అప్పలనాయుడు, గొట్టాపు అప్పారావు బొమ్మినాయిని లక్ష్మణరావు, తెంటు రామారావు, బలగ శ్రీనివాసరావు,సోమిరెడ్డి రమేష్,సూర్యనారాయణ, బుడితి శ్రీను సబ్బాన శ్రీను,కంకనాలపల్లి అరవింద్, సూరిబాబు, బూరాడ చిరంజీవి, సంజీవినాయుడు, యోగేశ్వరరావు, ఫకీరునాయుడు, సత్యనారాయణ తదితరులతో పాటు జనసేన నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర -గుమ్మలక్ష్మీపురం : కొత్తవలస మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన డి.సి.సి.బి అధ్యక్షుడు సింహాచలం, జనసేన ఇన్చార్జి మల్లేష్. గుమ్మలక్ష్మీపురం మండలం దుడ్డుఖల్ పంచాయితీ కొత్తవలసలో కొత్తవలస యూత్ అధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ను పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు నిమ్మక సింహాచలం, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కద్రక మల్లేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో పార్వతీపురం మన్యం జిల్లా పరిధి నుంచి 110 జట్లు పాల్గొన్నాయని 45 రోజుల పాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని మొదటి బహుమతి 20 వేల రూపాయలు,రెండవ బహుమతి 10వేల రూపాయలు అందజేస్తామని నిర్వాహకులు నిమ్మక మురళి, కద్రక ఉమా తెలిపారు. ఈ

రెండోసారి గెలుపుకోసం జోగారావు ముమ్మర కృషి

విశాలాంధ్ర-బలిజిపేట : పార్వతీపురం శాసనసభ నియోజకవర్గం నుండి 2019లో జరిగిన ఎన్నికల్లో 24వేల ఓట్లతో గెలిచి వైఎస్సార్సీపీ తరుపున మొదటిసారి ఎమ్మెల్యే అయిన అలజింగి జోగారావు2024 మేనెలలో జరగనున్న ఎన్నికల్లో కూడా రెండో సారి అదే మెజారిటీ సాధించి రెండోసారి ఎమ్మెల్యే అయ్యేందుకు శత విధాలా కృషిచేస్తున్నట్లు ఆయన అనుచరగణం చెబుతున్నారు.ఎన్నికలు ఇంకా 50రోజుల గడువులో ఉన్నందున ప్రతీ నిమిషాన్ని కూడా సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తక్షణమే ప్రతీరోజు మూడు మండలాలను ఆయన ఒక్కడే సుడిగాలి పర్యటన చేస్తూ వైఎస్సార్సీపీ నాయకులని, ప్రజా ప్రతినిదులను,శ్రేయోభిలాషులకు, కార్యకర్తలను, అభిమానులని అప్రమత్తం చేస్తున్నారు. క్యాడర్ కు, వైఎస్సార్సీపీ శ్రేణులకు ధైర్యాన్ని కల్పిస్తూ వారికి నచ్చజెప్పి వారికి భరోసా కల్పిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తాను చేసిన అభివృద్ధి, 24గంటలపాటు ప్రజల మధ్య ఉన్న తనకు రెండోసారి అవకాశం కల్పించాలని ఆయన వినమ్ర పూర్వకంగా నేడు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధర్మపక్షం 3వ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : ధర్మపక్షం 3వ సమావేశాన్ని ఆదివారం స్థానిక బైపాస్ రోడ్డులో గల హోటల్ భాస్కర్ గ్రాండ్‌లో నిర్వహించారు. ట్రస్ట్ ఆశయాలను ఆమోదించి సభ్యత్వం చెల్లించిన చుక్క భాస్కరరావు, పెంటపాటి సూర్యారావు, మేడిశెట్టి ఈశ్వర రావు, గెంబలి శ్రీరామ చంద్ర మూర్తి, మరిశర్ల లక్ష్మణరావు, చదువుల శ్రీనివాసరావుల నుండి ప్రమాణ పత్రాలు ధర్మపక్షం వ్యవస్థాపక కన్వీనర్ డా. డి.పారినాయుడు స్వీకరించారు. అనంతరం ధర్మపక్షం నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన చుక్క భాస్కరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ఎలక్షన్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయపార్టీలు వారి వారి మేనిఫెస్టోల్లో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని స్పష్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిటిజెన్ చార్టర్ 2011ను పునరుద్ధరించి పౌర సేవలు సకాలంలో అందించి, అవినీతి లేని సేవలు అందించే విధంగా హామీ ఇవ్వాలని, రిజిస్ట్రేషన్ తరువాత లీగల్ సెల్ ఏర్పాటు చేయాలని, న్యాయం కోసం వచ్చే వారికి తగు సూచనలు ఉచితంగా ఇవ్వాలని తీర్మానించారు. న్యాయ సలహాదారులుగా సీనియర్ న్యాయవాదులు టి. జోగారావు, కోట బాపూజీల సలహాలూ సూచనలూ తీసుకోవాలని తీర్మానించారు.

డోలీలతో జలదీక్ష ఆదివాసీల గిరిజనులు...!

- అధికారులు వచ్చి మా రోడ్డు చూపించండి
- మేము ఓట్లు ఎందుకు వేయాలి
- కదరేవు వద్ద పెద్దగడ్డలో డోలితో జల దీక్ష
- డోలి మూతలు మాకు - డబ్బుల సంచులు కాంట్రాక్టర్లకు, అధికారులకు...

విశాలాంధ్ర-అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కొండ శిఖర గ్రామాలైన గుమ్మ పంచాయతీ పరిధిలో కర్రిగుడ, కదరేవు గ్రామాలతో పాటు పినకోట పంచాయతీ కొట్టగూడా గొప్పలపాలెం గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు కొండదొర గిరిజనులు జీవనం సాగిస్తున్నారు - కొండ శిఖర గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని జీవో నెంబర్:5 సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 26-3-2021 22 రోడ్లకు 60.85 కిలోమీటర్లు 30 గ్రామాలకు రోడ్డు సౌకర్య నిమిత్తం నిధులు మంజూరు జరిగింది. వీటిలో నిమ్మ ఊట నుండి కర్రి గోడ నుండి కదరేవు మిషన్ కటింగ్ నిమిత్తం 33 లక్షలు హెర్త్ వర్క్ మంజూరు చేశారు. రెండు కిలోమీటర్లు మాత్రం పనిచేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా మెటీరియల్మన్టైన్స్ నిధుల నుండి 3 కిలోమీటర్ల 800 మీటర్ల దూరం1 కోటి 20 లక్షలు నిధులు మంజూరు చేశారు. క్రషర్ బొగ్గు. గ్రావెల్ వేయకుండా రికార్డులు వేసినట్లు(వర్క్ ఐడి నెంబర్):0203/ఆర్ సి/999905 196583 ఫార్మేషన్ ఆఫ్ దా రోడ్డు అప్ టు జి ఎస్ బి సర్ఫేస్ ఇంక్లూడింగ్ సిడివర్క్ ఫ్రం కర్రి గుడ నుండి కదరేవరకు 65లక్షలు 50 వేల రూపాయలు గత సంవత్సరం నిధులు విడుదల చేశారు. నేటికీ పని చేయలేదు. రోడ్లు వేసినట్టు రికార్డులో చూపిస్తు న్నారు తప్ప క్షేత్రస్థాయిలో రోడ్లు కనిపించలేదు.

కోట్ల రూపాయలు అభివృద్ధి పేరు మీద కొండ శిఖర గ్రామాలకు రోడ్ లేసినట్లు రికార్డు చూపిస్తున్నారు తప్ప కివర్ల పంచాయతీ బొంగుజ నుండి సిడివలస ఎనిమిది కిలోమీటర్లు ఏర్త్ ట్వర్క్ మాత్రమే చేశారు. మెటీరియల్ వేసినట్టు రికార్డులో చూపిస్తున్నారు కనీసం ఆటో కూడా వెళ్లాను పరిస్థితి. నేటికీ రేషన్ బియ్యం తీసుకురావాలంటే 20 కిలోమీటర్ వెళ్లవలసింది. అనారోగ్యం గురవుతే 108 బళ్ళు కూడా రా నేను పరిస్థితి. క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించాలి. నేడు ఎన్నికలు వచ్చేసాయి. మాకు నిధులు ఖర్చుపెట్టినట్టు రికార్డులు చూపిస్తున్నారు. మేము ఎందుకు ఓట్లు వేయాలి. తక్షణమే అధికారులు

రోడ్లు వేసిన గ్రామాలకు 108 లో తీసుకురావాలి. అప్పుడు తెలుస్తుంది రోడ్ల సంగతి.

నేడు ఎన్నిక నోటిఫికేషన్ వచ్చింది. నేటికీ పనులు మొదలు పెట్టలేదు. ఎన్నికలు పోయిన వెంటనే ఈ రోడ్లన్నీ క్యాన్సిలేషన్ చేసేస్తారు. అధికారులు ట్రాన్స్ఫర్ అయిపోతారు. నిధులు మాత్రం స్వాహా చేసిన ఉద్దేశంతోనే. రోడ్డు పనులు మొదలు పెట్టలేదు తక్షణమే రోడ్లు పనులు ప్రారంభించక పోతే. ఎన్నికల కమిషనర్‌కి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కంప్లైంట్ చేస్తాం. తక్షణమే నిధులు డ్రాచేసిన వాటికి పనులు ప్రారంభించా లని కోరుతున్నాముఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు గ్రామ గిరిజనులు రాప రాజారావు. నందుల రాజారావు. ఉల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో కొత్తవలస నాయకుల చేరిక

హెల్త్ సెంటర్‌కు ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణంలోని కొత్తవలసలో జరిగిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో 5, 6, 7, 8, 9 వార్డులకు సంబంధించి ప్రజలు ముఖ్య నాయకులందరూ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో కండువా వేసుకొని పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తవలస ప్రాంతంలో ఉన్న ప్రతి అక్క చెల్లెమ్మలకు అన్నతమ్ముళ్లకు న్యాయం చేసామని, మీ అందరి చల్లని దీవెనలతో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉంటూ నియోజకవర్గ ప్రజలకు అనుక్షణం అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరూ కష్టసుఖాల్లో పాల్పంచుకున్నానని, అంతకుమించి ప్రజలతో రానున్న రోజుల్లో కలిసి ప్రయాణిస్తానని తెలిపారు. కొత్తవలస లో జరిగిన సభలో ప్రజానీకం హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని అలజంగి జోగారావుకు కోరగా, రేపు జరగబోయే ఎన్నికలు అనంతరం కొత్తవలస ప్రాంతానికి హెల్త్ సెంటర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు పార్టీ అండ్ కో మొసలి కన్నీరు కారుస్తూ పొంతన లేని పథకాలు ప్రజలకు చెప్పి మోసాలు చేస్తూ ఓట్లు కోసం వస్తారని, అలాంటి మాయగాళ్ల చేతిలో మోసపోవద్దని, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఏమి మంచి చేశారో ఆపార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, పార్టీ పట్టణ అధ్యక్షులు, పార్టీ ఫ్లోర్ లీడర్, జే సి ఎస్ కన్వీనర్, స్థానిక కౌన్సిలర్ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
పేజీ : 2
సోమవారం 25, మార్చి, 2024

గ్రామాల్లో టీడీపీ నాయకుల ప్రచారం

విశాలాంధ్ర-పార్వతీపురం : రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు మన ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్రను గెలిపించాలని టీడీపీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బోసు చంద్ర మౌళి, గొరజాన చంద్రమౌళిలు తెలిపారు.ఆదివారం వారుమండలంలోని ప్రచారాన్ని నిర్వహించారు. వారితో పాటు పలు గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపి నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు.టీడీపి మినీ మ్యానిఫెస్టో గూర్చి వివరించారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.పట్టణంలో టీడీపీ నాయకులు రవికుమార్, మజ్జి వెంకటేష్, బర్నాల సీతారాం, కోరెడ్ల నారాయణరావు తదితరులు ప్రచారాన్ని నిర్వహించగా, బలిజిపేటమండలంలో టీడీపీ అద్యక్షుడు పెంకి వేణుగోపాలనాయుడు, రామ్మోహన్ నాయుడు తదితరులు ప్రచారం నిర్వహించారు.

భగత్‌సింగ్‌కు టీడీపీ, జనసేన నేతలు నివాళి

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం పట్టణంలో తెలుగుదేశం, జనసేస నాయకులు స్వాతంత్ర సమర యోధుడు, విప్లవవీరుడు, భగత్ సింగ్ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన భగత్ సింగ్ యువజన సేవా సంఘం అధ్యక్షులు చిట్లు గణేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, టిడిపి మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవి, టీడీపీ సీనియర్ నాయకులు మజ్జి క్రష్ణమోహన్, మాజీ పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కోల బాబు, జనసేనపార్టీ పార్వతీపురం మండల అధ్యక్షురాలు ఆగూరు. మణి, బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలినాయుడు, పార్వతిపురం జిల్లా నాయకులు,గుంట్రేడ్డి గౌరీశంకర్, బోనెల ఇందు, గంటేడ స్వామినాయుడు, నారాయణపురం ఆదినారాయణ, తేజ, జానీ మాస్టర్, అనంత్, సిగడం భాషా, మొదలగు నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఇంక్విలాల్ జిందాబాద్ అని నినదిస్తూ భగత్ సింగ్ గారి ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని ప్రమాణం చేశారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఇష్టం

రామ మందిరం పునఃప్రతిష్ట మహోత్సవాల్లో పూజలు నిర్వ హించిన ఉప ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మనిషికి నిజమైన ఆనందం భగవంతుని వద్ద దొరుకుతుందని... అదే విధముగా ఆధ్యాత్మిక కార్య క్రమలలో పాల్గొనడం తనకు ఎంతో ఇష్టమని ఈమేరకు రావు పల్లిలో జరిగిన శ్రీ సీతారామమందిర పునఃప్రతిష్ట మహోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ మందిర పునఃప్రతిష్ట మహోత్సవాలు ఆదివారము ముగింపు సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీశ్రీభంగి వెంకట చినప్పనాయు డుతో కలిసి హాజరైన ఉపముఖ్య మంత్రి రాజన్నదొర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యా త్మిక చింతనతో ఉండాలని కోరారు. అదేవిధంగా శ్రీసీతారామ మందిర పునఃప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా ప్రముఖ కార్డియాల జిస్టు డాక్టర్ గుల్ల సూర్యప్రకాశరావు, బొబ్బిలి సివిల్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్ ల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి రావుపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు తో పాటు మరో 20 మంది నిష్ణాతు లైన వైద్యులచే వైద్యసేవలు అందించడం మరియు అవసరమైన మందులను అందజేయడం వారి విశాల హృదయానికి అద్దం పదు తుందన్నారు. తనకు వైద్యపరంగా కార్డియాలజిస్టు డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు, బొబ్బిలి సివిల్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్ లు ఆరోగ్యపరంగా తగు సూచనలు సలహాలు అందిం చారని ఉపముఖ్యమంత్రి రాజన్న దొర పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుల్ల కాశినా యుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుల్ల అన్నపూర్ణమ్మ, బోను వాగ్దేవి, గుల్ల శంకరరావు, గుల్ల విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగన్నాధరావు

విశాలాంధ్ర-గరుగుబిల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాగధి జగన్నాథరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, మందుల నిల్వలను, పరిశీలించారు. అనంతరం డిఎంఅండ్ హెచ్ఓ జగన్నాథరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులకు కొరతలేదన్నారు. అదేవిధంగా ప్రిజం 10పై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రిజం 10 కార్యక్రమాలపై గర్భిణీలు, బాలింతలకు, అవగాహన కల్పించి వాటి ఉపయోగాలు గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యకర సమాజం ఆవిష్కృతం కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికాహారం మందులు వివిధ ప్రయోజనాలు అందిస్తున్నాయని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిసరాలు పరిశు భ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

క్షయ వ్యాధి రహిత జిల్లా లక్ష్యం

డిఎం అండ్ హెచ్ఓ డా. జగన్నాధరావు

విశాలాంధ్ర-బెలగాం : జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని ఆదివారం ఎన్జీవో హోంలో నిర్వహించారు. క్షయ వ్యాధిని గుర్తించిన రాబర్ట్ చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా డా. జగన్నాధరావు మాట్లాడుతూ క్షయ అంటు వ్యాధి అని, క్షయ బాధితుడు దగ్గినా, తుమ్మినా గాలి ద్వారా క్రిములు వ్యాపించి ఇతరులకు సోకుతుందన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, కఫం, జ్వరం ఉండటం, బరువు తగ్గటం, ఆకలి తగ్గటం, ఉమ్మిలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా కఫం పరీక్షలు, ఎక్స్ రే, సిబినాట్, ఆర్.టి.పి.సి.ఆర్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలకు సరిపడే ఖరీదైన మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని, ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. క్రమం తప్పకుండా మందులు వాడకపోతే మొండి క్షయగా మారే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. మొండి క్షయగా మారినా ప్రభుత్వం 21 నెలల పాటు రూ.2 లక్షల విలువ చేసే మందులు ఉచితంగా అందిస్తుందని ఆయన వివరించారు. ప్రజల్లో వ్యాధి లక్షణాలు విస్తృతంగా తెలియజేయాలని ఆయన సూచించారు. దేశంలో ప్రతి ఏడాది లక్ష మంది ప్రజలకు సమారు 200 నుండి 215 మంది క్షయవ్యాధికి గురి అవుతున్నారని, ఏడాదికి 3 నుండి 3.5 లక్షల వరకు మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. మరణాలు నియంత్రించుటకు ప్రభుత్వం వివిధ రకాలుగా ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టిందని వెల్లడించారు. జిల్లాలో 43 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోప్ సెంటర్లు, 7 టిబి యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో 2023 జనవరి నుండి డిసెంబరు వరకు 1,818 మందికి పాజిటివ్ గా గుర్తించడం జరిగిందని, అందులో 911 మందికి చికిత్స పూర్తి చేయడం జరిగిందని, జనవరి 2024 నుండి ఇప్పటి వరకు 230 మందిని గుర్తించి వారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. 98.3% మందికి క్షయ వ్యాధి నుండి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 16 పంచాయతీలను క్షయ రహిత పంచాయతీలుగా ఎంపిక చేయడం జరిగిందని, క్షయ వ్యాధి మందులు తీసుకుంటున్న వారికి నెలకు రూ .500/- చొప్పున ఆరు నెలలకు మొత్తం మూడు వేలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. క్షయ బాధితులను దత్తత తీసుకున్న వ్యక్తులు అందిస్తున్న రూ.700/- లతో పౌష్టికాహారం కిట్లు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పౌష్టిక ఆహారం అందించుటకు ముందుకు వచ్చే దాతలు జిల్లా క్షయ నివారణ అధికారి వద్ద వివరాలు నమోదు చేయాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో ఏడు వందల మంది పౌష్టికాహారం కిట్లు పొందుతున్నారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే వారిలో కనీసం 10 నుండి 15 శాతం వరకు కఫ పరీక్షలు చేయాలని ఆదేశించామని ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు క్షయరోగులను పరామర్శించి, మందులు వేసుకుంటున్నారో లేదో గమనించడమే కాకుండా ప్రతి రెండు నెలలకు ఒకసారి "కఫ" పరీక్షకు పంపించాలని సూచించామని చెప్పారు. మందులు వాడు రోగులకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స పొందాలని కోరారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) లోచర్ల రమేష్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సరైన అవగాహన కల్పించాలని తద్వారా సామాజిక, మానసిక, ఆర్థిక ఒత్తిడి నుండి దూరం చేయవచ్చని తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. యాళ్ల వివేక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది బాగా పనిచేయడం వలన క్షయ వ్యాధి కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని అన్నారు. క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేసి పూర్తిగా తరిమికొట్టాలని కోరారు. ఈ సందర్భంగా క్షయ అవగాహన కరపత్రాన్ని విడుదల చేశారు. మంచి సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. క్షయ వ్యాధి విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చక్కటి సేవలు అందిస్తూ జిల్లాను ఆరోగ్య మార్గంలో తీసుకు వెలుతున్నందుకు జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డా. జగన్నాథరావుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. యాళ్ల వివేక్ దుస్సాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎం&హెచ్ఓ డా. శివశంకర్, ప్రోగ్రాం అధికారి డా. మంతిని వినోద్ కుమార్, ఛాతీ వైద్య నిపుణులు డా నల్లా దుర్గా ప్రసాద్, డివిఎల్ఓ డా. ఎస్.ఎం.కె తిరుమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రచయితలతో వర్క్ షాప్

విశాలాంధ్ర-గరుగుబిల్లి : పర్యావరణ మరియు ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రకృతి వ్యవసాయం చేయా లన్న సందేశాన్ని పిల్లల ద్వారా తల్లిదండ్రులకు పంపిం చాలని ఐట్టు సంస్థ చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో డి పారినాయుడు ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న ప్రముఖ రచయితలతో వర్కు షాపులను నిర్వహిస్తూ చిన్న పిల్లలు కూడా పాడుకునేలా అనేక అభినయ గీతాలను రూపొందించారు. ఇప్పటికే వీటిని వాచకాలుగా ముద్రించి న ఐట్టుసంస్థ ప్రస్తుతం వాటిని పాఠశాల విద్యార్థుల ద్వారా పాడించి వాటిని రికార్డింగ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈమేరకు ఆదివారం నాడు ప్రారంభ మైన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల కోసం సుస్వర గేయ సంపద కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డి పారినాయుడు, కన్సల్టెంట్ టి శివాజీ కవి, రచయిత పక్కి రవీంద్రనాథ్ పాల్గొన్నారు. అలాగే ఈపాటలను పాడడం కోసం కొంకడిపుట్ట మండల పరిషత్తు ప్రాథమిక కోన్నత పాఠశాల మరియు పార్వ తీపురం కె పి యం పాఠశాలల విద్యార్థినులు దుక్క ధనలక్ష్మి, ఉర్లాపు వర్షిత, దుప్పాడ బిందు ప్రియలను ఎంపికచేశారు. ఈ గీతాలకు సంగీతాన్ని వి సన్యాసిరావు సమకూర్చగా కీబోర్డ్ సహకారాన్ని డి రమేష్ నాయుడు అందించారు.

సాంప్రదాయంగా మట్టల పండుగ

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలోని సోమగండి ఆర్సీయం చర్చిలో మట్టల ఆదివారం పండుగను ఘనంగా నిర్వహించారు. విశ్వాసులందరూ మట్టలతో హోసన్నా గీతాలు పాడుతూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతంపేట విచారణ కర్తలు ఫాదర్ విద్యాసాగర్ మట్టల ఆదివారం యొక్క విశిష్టతను తన సందేశంలో వివరించారు. శ్రమల కాలంలో యేసుక్రీస్తు పడిన పాటులను వివరించారు. ఈ కార్యక్రమంలో మరకన్యలు ఝాన్సీ, సుదీప్త, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుంబ్రిగూడ : ఈత మట్టల ఆదివారని స్థానిక క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. సియోను ప్రార్థన సేవా సంఘం దుంబ్రిగూడ పురవీధుల్లోని ప్రార్థనతో కూడిన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ యువనస్తులు బాల బాలికలు క్రైస్తవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట : క్రైస్తవ సోదరులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పండగల్లో మట్టల ఆదివారం స్థానిక బెతెస్థ ప్రార్థన మందిరంలో ఆదివారం సుమారు 200 మంది మట్టలు పట్టుకొని ర్యాలీ నిర్వహించి క్రీస్తు రాకడను వివరిస్తూ ఈ పండగను ఘనంగా నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. పాస్టర్ సాల్మన్రాజు మాట్లాడుతూ యేసు ప్రభు సర్వ మానవాళి పాపాల కోసం సిలువ వేసే ముందు ఏరుషలేము అనే పట్టనంలో ఈ పండగను చేపట్టి రహదారిపై ఈత మట్టలు, తమ దుస్తులు పరచి యేసు ప్రభును ఘనంగా స్వాగతించారని అప్పటి నుంచి ప్రతి క్రైస్తవుడు ఈ పండుగా ను ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జేమ్స్‌దైవదాసు రాలు ఎస్తేరు, సంఘ సభ్యులు రాజారావు, మోహన్, చార్లీస్ తదితరులు పాల్గొన్నారు.